

వివాహ సంస్కార
వివేచన

వివాహ సంస్కారము

వివాహము రెండు ఆత్మల పవిత్రబంధం. ఇద్దరు ప్రాణులు తమ ప్రత్యేక అస్థిత్వాన్ని సమాప్తం చేసుకొని ఒక సమ్మిళిత రూపాన్ని నిర్మాణం చేసుకొంటారు. స్త్రీ, పురుషులిద్దరిలో పరమాత్మ కొన్ని విశేషతలు, కొన్ని అపూర్ణతలు ఉంచాడు. వివాహ కలయిక ద్వారా ఒకరు మరొకరి అపూర్ణతలను తమ విశేషతలద్వారా పూర్తిచేస్తారు. దీనిద్వారా ఒక సమగ్ర వ్యక్తిత్వం నిర్మాణం అవుతుంది. ఇందుకొరకే వివాహాన్ని మానవ జీవితం యొక్క ఒక ముఖ్య అవశ్యకతగా పరిగణించబడింది. ఒకరు మరొకరికి తమ యోగ్యతలు భావనలు ద్వారా లాభం అందిస్తూ, బండికి తగిలించిన రెండు చక్రాలవలె ప్రగతిపథంలో పురోగమించుటయే వివాహోద్దేశ్యము. కాముకతకు దాంపత్య జీవితంలో అత్యంత తుచ్ఛస్థానము ఇవ్వబడింది. ప్రధానంగా రెండు ఆత్మల కలయికతో ఉత్పన్నమయ్యే మహత్తర శక్తిని నిర్మించుట, తద్వారా ఇరువురి లౌకిక మరియు ఆధ్యాత్మిక జీవన వికాసములో సహాయకముగా ఉండుటకే వివాహము నిర్దేశించబడింది.

వివాహము యొక్క స్వరూపము

నేడు వివాహము కాముకతా ప్రధానమవుతూ పోతున్నది. రంగు, రూపము మరియు వేషము, విన్యాసముల యొక్క ఆకర్షణ పతి-పత్నులను ఎన్నుకొనుటలో ప్రధాన పాత్ర వహిస్తున్నది. ఈ పతనము చాలా భయానకము. ఇలాగే ఆలోచిస్తే దాంపత్య జీవనము శరీర ప్రధానమగుటవలన ఒక ప్రకారమైన చట్టబద్ధమైన వ్యభిచారరూపము ధరిస్తున్నది. భారత దేశంలో కూడా పాశ్చాత్యదేశాల స్థితి వలె అవుతున్నది. శారీరక ఆకర్షణ తగ్గే కొద్దీ, వివాహములు త్వరత్వరగా విచ్ఛిన్నమౌతూ పోతాయి. భార్యను ఎన్నుకొనుటలో శారీరక ఆకర్షణ ధ్యానములో ఉంచుకొనే పద్ధతి నడుస్తున్నది. కొద్ది రోజుల్లో దీని ప్రతిక్రియ భర్తలను ఎన్నుకోవటంలో కూడా మొదలవుతుంది. అప్పుడు అందంగాలేని

భర్తలను ఏ భార్యలూ కోరుకోరు. వారు దాంపత్య సుఖాన్నుండి వంచితులు కావలసి వస్తుంది. సమయం ఉండగానే పెరుగుతున్న ఈ ధోరణిని అరికట్టవలసివుంది. శారీరక ఆకర్షణ ఉపేక్షించి పూర్వకాలంలోవలె సద్గుణాలు, సద్భావనలను వివాహానికి ఆధారంగా చేసుకోవలసి వుంది. శరీరము కాక ఆత్మ సౌందర్యము చూడాలి. సహచరిలో ఏలోటు ఉన్నదో దానిని ప్రేమ సహిష్ణుత, ఆత్మీయత, విశ్వాసము నీడలో ఎంత సంభవమైతే అంత బాగు చేయవలసి వుంది. ఏది బాగుగాలేదో దానిని అసంతోషము కలిగించకుండా సహించవలసి వున్నది. ఈ రీతి-నీతి మీదనే దాంపత్యజీవనం యొక్క సాఫల్యము ఆధారపడివున్నది.

అందువలన పతి-పత్ని ఒకరు మరొకరికి సమర్పణ చేసుకొనుట, సమ్మిళిత శక్తిని ఉత్పన్నం చేసుకొనుట, దానితో జీవన వికాసము గురించి ఆలోచించవలసి వున్నది.

ఎన్నుకొనేవరకు యిష్టపడుట, యిష్టపడకపోవుటకు అవకాశమున్నది. చూచుట, పరిశీలించుట, అన్వేషించుట అవన్నీ వివాహపూర్వము సమాప్తము కావాలి. వివాహమైన తర్వాత పొరపాటై పోయినది, అందువలన సహచరిని నిర్లక్ష్యం చేయవచ్చుననే సమస్య తలెత్తకూడదు. గుణదోషములతో కూడిన సహచరితో వివాహ బంధనంలో బంధించబడిన తర్వాత, తమ వైపునుండి కర్తవ్యపాలనగా అంగీకరించి బాధ్యతను పూర్తిచేయుట ఏకైక మార్గము. ఈ ప్రతిజ్ఞ చేయించుటకొరకే వివాహ సంస్కారము ఏర్పాటు చేయబడినది.

సమాజంలోని పెద్దమనుష్యులు, గురుజనులు, కుటుంబ బంధువుల, దేవతల ఉపస్థితి ఈ ధర్మానుష్ఠాన సందర్భంగా అవశ్యకమని అంగీకరించబడింది. ఇద్దరిలో ఎవరైనా ఈ పవిత్ర కర్తవ్య బంధమును ఉపేక్షిస్తే దానిని ఆపుతారని, వారిని మందలిస్తారని, పతి-పత్ని ఈ గౌరవనీయుల ఎదుట తమ నిశ్చయాన్ని

ప్రతిజ్ఞాబంధమును ప్రకటిస్తారు. **ఈ ప్రతిజ్ఞా ఉత్సవమే వివాహ సంస్కారము.** ఈ సందర్భంగా ఇద్దరూ మనస్సులలో లోతుగా, తమ వేరువేరు వ్యక్తిత్వాలను అంతం చేసుకొని, ఒక ఏకరూపత, ఆత్మీయతా భావనను స్థిరపరచుకోవాలి. ఎవరూ పెత్తనం చెయ్యకూడదు, రెండోవారిని వశవర్తిని చేసుకొని తమ లాభము అహంకారములను నెరవేర్చుకోకూడదు.

రెండవవారికి ఏది సౌకర్యమో అదే చేయాలి. ఇద్దరూ కోరికలు, అవశ్యకతలను ముఖ్యముగా భావించక, సేవా-సహకార భావన కలిగి వుండాలి. ఉదారత, సహిష్ణుతతో ప్రవర్తించినప్పడే గృహస్థధర్మము సరిగ్గా నడుస్తుంది. ఈ తథ్యాన్ని ఇద్దరూ చక్కగా అర్థం చేసుకొని, అటువంటి రీతి-నీతిని జీవితాంతము అనుసరించేందుకు ఏర్పాటు వివాహములో చేయబడుతుంది. ఈ విషయాన్ని ఇరువురూ బాగుగా అర్థం చేసుకొని మనఃపూర్వకంగా స్వీకరించాలి. అప్పడే వివాహ బంధములో తమనుతాము బంధించుకోవాలి. వివాహసంస్కార ప్రారంభమునకు ముందు, లేదా వివాహవేదిక మీద కూర్చోబెట్టి ఇరువురికీ ఈ తథ్యము అర్థమయ్యేటట్లు చేయాలి, వారి అంగీకారం అడగాలి. ఇద్దరూ ఆ ఆదర్శాలను ఆమోదించిన తర్వాతనే వివాహ సంస్కార కార్యక్రమం కొనసాగించాలి.

మండపనిర్మాణము,కార్యారంభము

మండపాన్ని చూడగానే కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత అర్థమయ్యేటట్లు సుందరంగా ఆకర్షణీయంగా అలంకరించాలి. ఆ అలంకరణలో ఉపేక్షకాకుండా మనోయోగం ప్రతిఫలించాలి. అలంకరణ కొరకు ఎక్కువ ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఇంటిలోని వస్త్రములు ఆకులు, పుష్పములు, జెండాలు, రంగులు ఉపయోగించి ఎంత వీలైతే అంత అందగా అలంకరించాలి. ఈ పనికొరకు ముందేచేసివుంచిన ఉపకరణాలు ఎక్కువ సౌకర్యంగా వుంటాయి, సమయాన్ని వృథాకావడం తగ్గిస్తాయి.

వివాహవేదికకు మొదట వరుడు పిలవబడతాడు. అతనికి తగిన స్వాగత సత్కారం అనంతరం, కన్యను వేదికపైకి పిలిచే ఆచారం ఉన్నది. సమయానుసారము ఇద్దరిని ఒకేసారి కూడా పిలవవచ్చు. వారికి ఆసనాలిచ్చేటప్పుడు అందరూ అక్షతలు చల్లుతూ "ఓం భద్రం కర్ణేభిశ్రుణయామ దేవాః" మంత్రం చెప్పాలి. కన్యాపక్షము ప్రతినిధి తండ్రి లేదా సోదరుడు మరెవరైనా పత్నీసమేతంగా ఎడమవైపు కూర్చోవాలి. వీరిఎదుట, వధువువరుల ఎదుట, జలము నింపిన పంచపాత్రలు ఉద్ధరిణెలు ఉంచాలి. (వారిచేత పవిత్రీకరణం, ఆచమనం, శిఖాబంధనం, ప్రాణాయామం, న్యాసం, పృథ్వీ పూజనం (షట్కర్మలు) చేయించాలి.)

స్వాగతసత్కారం:

వరునికి స్వాగతం చెప్పాలి. స్వాగతవాక్యం అనంతరం విస్టర్, పాద్యం, అర్ఘ్యం, ఆచమనం, మధుపర్కం, గోదానం (స్వాగత షట్కర్మలు) చేసిన తర్వాత నియమిత కార్యం ఆరంభించాలి. కన్యను ఇప్పటివరకు పిలిచి ఉండకపోతే ఇప్పుడు పిలవాలి. ఆచార్య, వర, కన్యావరణములు తిలకము వెం॥ కృత్యాలు చేయాలి. యజ్ఞోపవీతధారణ చేయించాలి. తర్వాత కలశపూజనం దేవపూజనం, నమస్కారం, షోడష ఉపచారపూజనం, చందనధారణ, స్వస్తివాచనం రక్షావిధానం (గాయత్రీ యజ్ఞంలో వలెనే) చేయాలి.

ఈధర్మకృత్యముల ఉద్దేశ్యము, యజ్ఞీయ దేవతావరణం సృష్టించుటకే. దేవశక్తుల ఆవాహన, వారి ఉపస్థితి వివాహోద్దేశ్యమును సఫలంచేసే ప్రేరణ, ఆశీర్వాదములు పొందుటకే. ఈపుణ్యసంస్కారములో ముందు వెనుకా ఏవిఘ్నములు రాకుండా ఉండేందుకు దశదిశలలో అక్షతలు చల్లుతూ రక్షావిధానం చేస్తాము.

మంగళాష్టకం

మంగళాష్టకములోని 8 శ్లోకాలు ఒకే స్వరంతో

వాద్యములతో కలిపి మధురంగా ఆలపించవచ్చు. ఆచార్యులు ఒంటరిగానైనా చదువ వచ్చును. ఈ మంత్రములతో దివ్య శక్తులను వివాహ ప్రయోజనాన్ని మంగళమయం చేయమని కోరతాము. వధూవరుల చేతులలో పుష్ప అక్షత జలములను ఉంచి, మంగళాష్టకము పూర్తి అయిన తర్వాత దేవస్థాపన వద్ద సమర్పించాలి.

వివాహ ఘోషణ

వరునియొక్క, కన్యయొక్క గోత్రము తండ్రి, పితామహుల యొక్క ప్రస్తావనతో, సంస్కృత శబ్దావళితో వివాహ ఘోషణ జరుగుతుంది. -వీరిద్దరూ వివాహ సందర్భంలో నిశ్చయులైనారు అనియు, వీరి సాహచర్యము ధర్మసంగతమని, జనసాధారణులకు తెలియచేయుటకు యిది చేయబడుతుంది. ప్రకటించబడకుండా రహస్యంగా నడిచే దాంపత్యస్థాయి ప్రేమసంబంధము, నైతికంగా ధార్మికంగా అవాంఛనీయము. ఎవరిమధ్యనైనా దాంపత్య సంబంధముంటే సర్వసాధారణంగా అందరిముందు అది ప్రకటించబడవలసిందే. సమాజానికి తెలియకుండా దాచిపెట్టబడినచో అదే వ్యభిచారము. ఘోషణాపూర్వకంగా వివాహ సంబంధములో బంధితులవుతున్న వరుడు వధువు ధర్మ పరంపరను అనుసరించినట్లవుతుంది.

అన్నిలుకూడా దీనినే గుర్తుంచుకోవాలి. హాజరైన వారిలో ప్రతి ఒక్కరూ, ప్రకటించబడని స్త్రీ పురుష సాహచర్యము కలిగి వుండకూడదని తెలుసుకోవాలి.

వస్త్ర ఉపహారము (పూలమాలలు కూడా)

వరుడు వధువు ఒకరి కొరకు కానుక రూపములో వస్త్ర ప్రదానం చేసుకొంటారు (ఆ వస్త్రములు ఖాదీ, స్వదేశీవై యుండి వాటిని భుజాలపై ధరించాలి), వివాహ కృత్యము వీటితోనే సంపన్నము

కావాలి. ప్రేమోపహారము నిరర్థక విలాస వస్తువులు కాక ఉపయోగకరమైనదై ఉండాలి. ఈ ఉపహారమును ప్రేమపూర్వకంగా హృదయానికి హత్తుకున్నట్లుగా ధరించి, దానితోనే ఈ పుణ్యకార్యాన్ని పూర్తిచేయాలి. ఇదే సందర్భముగా ఇద్దరూ పూలమాలలు సమర్పించుకొని వివాహాంతము వరకు వాటిని ధరించిఉండాలి. ఈ సందర్భంగా ఇరువురూ తమ పూర్ణ సమ్మతి, స్వీకృతి మరియు అభివ్యక్తి రూపంలో సిద్ధాంత ప్రతిజ్ఞలను చెపుతారు. అశిక్షితులైనప్పుడు వారికి ఆచార్యులు చదివి వినిపిస్తారు. కానీ వారి స్వీకృతి స్పష్ట శబ్దములలో తీసుకోబడాలి.

వధూవరుల ప్రతిజ్ఞలు

వరుడు, వధువు చేతిలో జల, పుష్పాక్షతలనుంచి ప్రతిజ్ఞలు చదవాలి. ఇద్దరూ ప్రతిజ్ఞలు చదివిన తర్వాత దేవ వేదిక వద్ద పుష్పాలు ఉంచాలి.

వరుని ప్రతిజ్ఞలు:

1. నేటి నుండి ధర్మపత్ని అర్ధాంగిగా పిలవబడు ఈమెను నాశరీరంలో భాగంగా మన్నిస్తాను.

2. ప్రసన్నతతో గృహలక్ష్మియొక్క గొప్ప అధికారాన్ని సమర్పిస్తూ ప్రతి విషయంలో ఆమె సలహా తీసుకుంటాను.

3.రూపము, ఆరోగ్యము, స్వభావంలో వచ్చిన గుణదోషములు, తెలియక చేసిన పొరపాట్లు మనస్సులో ఉంచుకొనను. అసంతృప్తి వ్యక్తం చేయను. స్నేహ పూర్వకముగా ఆత్మీయతతో మన్నిస్తాను.

4. పత్నిని మిత్రునిగా చేసికొని, సంపూర్ణ స్నేహము నందిస్తూ జీవితం గడుపుతాను. ఈ వచనమును సత్యనిష్ఠతో పాటిస్తాను

5. పత్ని పతివ్రతగా ఏవిధంగా ప్రవర్తించవలెనో, అదే విధంగా

నేను గూడా పత్నీవ్రత ధర్మాన్ని పాలిస్తాను.

6. గృహవ్యవస్థ యందు, పత్నికి ప్రాధాన్యత నిస్తాను. ఆదాయ, వ్యయముల విషయములో ఆమె సలహా కోరి, సమ్మతిని పొందుతాను.

7. ధర్మపత్నికి సుఖశాంతులు, ప్రగతి, సంరక్షణల విషయంలో తగిన ఏర్పాట్లు చేతనైనంతగా చేస్తాను.

8. నాకుగా నేను వ్యవహారంలో పొరపాట్లు రానీయకుండా, అభిప్రాయభేధాలను తప్పలను, సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తాను, పరుల ఎదుట నా భార్యను అవమానించను.

9. దేవతాగణముల యొక్క, సత్పురుషులయొక్క, అగ్నియొక్క సాక్షిగా పత్నితో సహనంతో, మృదుమధురంగా వ్యవహరిస్తాను.

10. పత్ని అసమర్ధురాలైనా తన కర్తవ్యపథము నుండి విముఖురాలైనా, నా సహకారంలో, కర్తవ్యపాలనలో లోటు రానీయను.

వధువు ప్రతిజ్ఞలు

1. నా జీవితమును పతి జీవితముతో మేళవించి, నూతన జీవితాన్ని సృష్టిస్తాను. ఈవిధంగా ఇంటికి నిజమైన అర్ధాంగిగా, భర్త కుటుంబాన్నంతటినీ శరీరములోని అంగములుగా భావించి అందరితో మర్యాదగా చరిస్తాను. ఉదారంగా సేవ చేస్తాను.

2. పతివ్రతా ధర్మమును పాలిస్తాను. పతియెడల శ్రద్ధకలిగి ఎప్పుడూ అనుకూలంగా ప్రవర్తిస్తాను. చెప్పిన పనులను వెంటనే చేస్తాను.

3. సేవాతత్పరత, స్వచ్ఛత, ప్రసన్నత, ప్రియముగా మాట్లాడుట అలవరచుకుంటాను, ఈర్ష్యాద్వేషములను దరిజేరనీయను.

4. మితవ్యయం చేస్తాను. దుబారా చేయను. పతి ఆర్థికంగా, శారీరకంగా అసమర్ధుడైనప్పుడు గూడా ధైర్యంతో గృహ కృత్యాలను నిర్వహిస్తాను.

5. అత్తమామలను, పతిని, పూజ్యులైన యితరులను, వినయ, వినమ్రతలతో శ్రద్ధతో సేవిస్తూ వారిని సంతోషపరుస్తాను.

6. సతికి పతి దైవస్వరూపుడు, అది తెలిసి భేధాభిప్రాయమనేది రానీయక సేవ, సాధనలో జీవితమంతా క్రియాన్వితం చేస్తాను. ఎన్నడూ పతిని అవమానించను.

7. ఎట్టి పరిస్థితిలోనూ, ఎప్పుడైనా స్వయంగా పతి విముఖుడైనా. ప్రతిఫలాపేక్ష లేకుండా నాకర్తవ్యాన్ని పాలిస్తాను.

ఈ ప్రతిజ్ఞల వివేచనను ఆచార్యులు చక్కగా చేసినట్టయితే వధూవరులతోపాటు పెళ్ళయినవారు, కాబోయేవారు హృదయంగమం చేసుకొని ఉపయోగపెట్టుకొంటారు ఎవరైనా తప్పచేస్తూ వుండి వుంటే సరిదిద్దుకుంటారు. దాంపత్య జీవన సాఫల్యము ఆ ప్రతిజ్ఞల పాలన మీదే ఆధారపడి ఉన్నది.

గృహస్థ సుఖము ఈ ప్రపంచములోని అసాధారణ సుఖము. ఎవరైతే ఆలోచనలు-వ్యవహారములో ఈ ధార్మిక కర్తవ్యములను నెఱవేర్చుటలో పొరపాటు రానివ్వరో వారే ఈ సుఖాన్ని పొందగలిగిన సౌభాగ్యశాలురు. సహచరి ఒకవేళ తప్ప చేస్తే తన మహత్వముతో ప్రభావితురాలై తలవంచుకొనే రీతిని అనుసరించాలి. ఈదృష్టికోణాన్ని ఇద్దరూ అనుసరిస్తే గృహము స్వర్గమగుటలో సందేహమేమీ లేదు. ఒక వైపు నుండి పూర్తి సజ్జనత్వముతో వ్యవహరిస్తూవుంటే, రెండోవారు ఆలస్యంగానైనా బాగుపడుట సునిశ్చితం. ఈ ప్రతిజ్ఞలను కూలంకషంగా గ్రహించుటలోనే వివాహ సంస్కారము యొక్క ప్రాణము ఉన్నది. ఎవరైతే ఈసంస్కారము చేయాలో వారు ఈతథ్యములను సంక్షిప్తంగా, సారగర్భితంగా వివేచన చేయుటకు ముందే తయారయి ఉండాలి.

కన్యాదానం:

కన్య యొక్క తల్లిదండ్రులు లేదా ప్రధాన సంరక్షకులు కన్యాదానము చేస్తారు. కన్య చేతులకు పసుపు వ్రాస్తారు. పసుపు మంగళ సూచకం, లక్ష్మికి ప్రతీక. స్వర్ణమువలె పసుపు రంగుతో బాలికగా ఉన్న ఈ అమ్మాయి ఇప్పుడు గృహలక్ష్మిగా ఉత్తరదాయిత్వము వహించబోతుంది. అందుకే ఆమె చేతులు బంగారువర్ణము చేయబడ్డాయి. తల్లిదండ్రులు అల్లారు ముద్దుగా పెంచి ఇంతవరకు ఆమె చేతులకు కఠోర కర్తవ్యమేమీ అప్పగించలేదు. ఇప్పుడు ఆమె నవనిర్మాణానికి చెందిన అనేక బాధ్యతలు నిర్వర్తించుటకు తయారు కావాలి. అందుకే పీతవర్ణ-మాంగళిక లక్ష్మికి ప్రతీకగా-సృజనాత్మకము కావలసినదే. ఈ మౌన శిక్షణను చేతులకు పసుపు వ్రాస్తూ యిస్తారు. ముందు ముందు సృజనశక్తి రూపంలో ప్రకటితమైన తన కోమలమైన చేతులతో ఎక్కువ బాధ్యతతో, ధృఢముగా అనేక మంగళకరమైన కార్యములు చేయవలసి వున్నది.

గుప్తదానము

కన్యాదాన సమయంలో గుప్తదాన మిచ్చే ఆచారమున్నది. పిండి ముద్దలో దాచి కొంత ధనము యిస్తారు. కట్నం యొక్క స్వరూపమునిదే. కన్యకు వీడ్కోలు యిచ్చేటప్పుడు ఏదైనా అవసరానికి ఉపయోగపడవచ్చునని కొంత ధనమిస్తారు. కానీ అది గుప్తము. సంరక్షకులు, కన్య మధ్య ఇది ఒక రహస్యమైన కానుక. ఈ సంబంధములో తెలుసుకోవలసిన, అడుగవలసిన అధికారం ఎవరికీ లేదు. అది ప్రదర్శించవలసిన అవసరమూ లేదు. కానుక రూపములో ఏమి యివ్వబడేది, ఏమి యివ్వాలి? అనే విషయంలో అత్తింటి వారికి చెప్పటానికి, అడుగటానికి అధికారము లేదు. ఉన్నవాళ్ళు, లేని వాళ్ళు వాళ్ళ స్థితిని బట్టి యిస్తారు. అది చర్చా విషయం కాకూడదు. దానితో నింద లేదా ప్రశంస జోడించవలసిన అవసరము లేదు. ఒకరు

మరొకరిని అనుకరించుట, పోటీపడుట అనర్థదాయకము.

కన్యాపక్షముపై అనుచిత వత్తిడి కలుగుతుంది. వరపక్షము ఎక్కువ లభించలేదని అసంతుష్టులయ్యే అవకాశమున్నది. కన్యాదానంతో ధనదాన విధానమున్నది, ప్రజల స్వార్థపరత, దుష్టత అవకాశాన్ని ధ్యానంలో ఉంచుకొని ఋషులు దీనిని సర్వదా గుప్తంగా ఉంచాలని నియమించారు. దీనిని గురించి చర్చించే అధికారం ఎవ్వరికీ ఉండకూడదు. పిండిముద్ద లోపల ధనముంచి గుప్తదాన రూపంలో కట్నం యివ్వబడుతుంది.

తల్లిదండ్రులు తమ చేతులతో కన్య చేతులలో గుప్తదాన ధనముంచి, సంకల్పము చెప్పి ఆచేతులను వరుని చేతులలో అప్పగిస్తారు. అతడు ఆచేతులను గంభీరతతో, బాధ్యతతో స్వీకరించి, శిరోధార్యం చేస్తాడు. సంరక్షకుల కన్యాదానము, వరుని పాణిగ్రహణమే వివాహంలో ప్రధాన అంగములు.

కన్యాదానము అర్థము సంరక్షకుల నుండి కన్య బాధ్యతను వరుడు, అత్తవారలకు మార్పు చేయుట. తల్లిదండ్రులు యిప్పటిదాకా చేస్తున్న భరణ, పోషణ, వికాసము, సురక్ష, సుఖము, శాంతి, ఆనందము ఉల్లాసములను ఇక నుండి వరుడు అతని కుటుంబ సభ్యులు కలిగించాలి. కన్య కొత్త ఇంటికి వెళ్ళి ఒంటరితనం అనుభవించకుండా, స్నేహ సద్భావ సహయోగముల లోటు లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. కన్యాదాన స్వీకార సమయంలో తాము స్వీకరిస్తున్న బాధ్యతలను తత్పరతతో వరుడు, కుటుంబ సభ్యులు నిర్వహించాలనేది గుర్తు పెట్టుకోవాలి.

ఏదైనా సంపత్తి, స్థలము, ఆస్తి, గ్రామము, మేక ఎవరికైనా అమ్మిన, దానమిచ్చిన విధంగా, కన్యాదాన మివ్వబడిన కన్యను ఒక సంపత్తివలె ఎలా పడితే అలా ఉపయోగించుకొనేందుకు యివ్వబడినదని భావించకూడదు. ప్రతి మనుష్యుడు ఒక స్వతంత్ర

సత్తా. ఏ ఒక్క మనిషి మరొక మనిషిని అమ్మలేడు, దానము చేయలేడు. అమ్మాయి లేదా అబ్బాయిల తల్లిదండ్రులకు వారికి అమ్మే లేదా దానమిచ్చే అధికారం లేదు. అలా చేయుట తమ పిల్లల స్వతంత్ర వ్యక్తిత్వమును తిరస్కరించినట్లు. వివాహమనేది ఉభయపక్షముల ఒప్పందము. దానిని వధూవరులు పూర్తి నిజాయితీ నిష్ఠలతో నిర్వహించి సఫలం చేయాలి.

ఎవరైనా ఒకరు మరొకరిని, అమ్మబడిన లేదా కొనబడిన సంపత్తి రూపంలో చూస్తే, పశువు యొక్క యజమానివలె వ్యవహరిస్తే, మానవ మౌలిక అధికారాలను హరించినట్లవుతుంది. కన్యాదానం యొక్క తాత్పర్యం ఇది మాత్రం కాదు. దీని ప్రయోజన మేమిటంటే కన్య సంరక్షకులు ఆమె జీవితము సువ్యస్థితము వికసితము సుఖశాంతిమయం చేసే నిష్ఠ, బాధ్యతలను వరుడు, అతని కుటుంబ సభ్యులకు వదలి పెట్టుట. దానిని వారు వంద రెట్లు మనఃపూర్వకంగా నిర్వహించాలి. పరాయి యింటికి వెళ్లిన వికసించని, అనుభవ హీనురాలైన బాలికకు నచ్చని వాతావరణంలో ఉండవలసి వస్తుంది. తొలి రోజుల్లో అధిక స్నేహము, సహకారము అందించే ప్రయాసము చేయాలి. కన్యాపక్షమువారు కూడా చేతులు పసుపు చేశాము, ఇక ఆలోచింపవలసినది, చేయవలసినది ఏమీ లేదు అని అనుకోకూడదు.

వారుకూడా ఆ అమ్మాయి భవిష్యత్తు ఉజ్జ్వలము చేసేందుకు ఎల్లప్పుడూ సహకరించాలి,

పాణిగ్రహణము:

కన్య తన చేతిని వరునికి అందిస్తే వరుడు తన చేతిని కన్యకు అందివ్వాలి. ఈవిధంగా పాణిగ్రహణం చేస్తారు. కన్యాదానం లాగానే వరదానం ప్రక్రియ లేనప్పటికీ, పాణిగ్రహణ సమయంలో వరుని భావన కూడా వధువు భావన లాగే ఉండాలి. తన వ్యక్తిత్వము, కోరిక, ఆకాంక్షలు, తన సర్వస్వంగా వధువును చేసుకొన్నాడని వరుడు కూడా

భావించాలి. ఒకరు మరొకరితో కలిసి పురోగమించటానికి సమాజం ఎదుట ఒకరి చేయి మరొకరు పట్టుకోవటం ద్వారా వివాహ ప్రయోజనం పూర్తవుతుంది.

గ్రంధిబంధనం

ఒక ముడితో దంపతులిద్దరూ బంధించబడతారు. పై పంచె, చీరకొంగును కలిపి ముడివేయుట కర్థము ఇరువురి శరీరములు మనసులు కలిసి, ఒక సంయుక్త శక్తివలె ఒక నూతన సత్తా ఆవిర్భవించాలని.

ఇప్పుడు ఒకరు మరొకరితో పూర్తిగా బంధించబడి ఉన్నారు. గ్రంథిబంధనంలో పైసలు, పుష్పములు, గరిక, పసుపు, అక్షతలు ఈ ఐదు ముడివేయబడతాయి. పైసలు ఉంచుటలో ఉద్దేశ్యము డబ్బు మీద ఏ ఒక్కరికో అధికారము ఉండకూడదు. సంపాదించే వారైనప్పటికీ ఇచ్ఛ వచ్చినట్లు ఖర్చుపెట్టకూడదు. ఆదాయము, సంపత్తిపై ఇరువురి అంగీకారముతో కూడిన ప్రణాళిక ఉండాలి. గరికకు అర్థము ఎప్పుడూ నిర్జీవము కాని ప్రేమభావన. గరిక జీవన తత్వము ఎన్నడూ నష్టము కాదు. ఎండిపోయిన తర్వాతకూడా, నీళ్ళు తగిలితేచాలు పచ్చబడుతుంది. అదే విధంగా ఇరువురి మనస్సుల్లో నిరంతరం ప్రేమ భావన ఉండాలి. చంద్ర-చకోరములవలె ఒకరి కొకరు ప్రాణం పెట్టాలి. తన కష్టము చిన్నదిగా సహచరి కష్టము పెద్దదిగా భావించి, తన సుఖము కంటే సహచరి సుఖానికి ప్రాధాన్యత యివ్వాలి.

తమ తమ ప్రేమతో పరస్పరం ముంచివేయాలి. పసుపు కర్థము ఆరోగ్యము. ఒకరు మరొకరి శారీరక మానసిక ఆరోగ్యము గురించి జాగ్రత్త వహించాలి. సహచరికి ఉద్వేగము కలిగేటట్లు, అనారోగ్యము కలిగించే పని ఏదీ చేయకూడదు. కుటుంబంలోని అందరి పట్ల సముచితశ్రద్ధ వహించటం పతి పత్ని యొక్క పావన కర్తవ్యం. పరస్పరం మాత్రం ప్రేమించుకొని కుటుంబ సభ్యులను ఉపేక్ష

చేయటం తగదు. ఇదే ప్రకారము జనసమాజం యొక్క సేవ కూడా ప్రతి భావనాశీలుడైన మనిషి కర్తవ్యము. వ్యక్తిగత స్వార్థము వరకే పరిమితమై, సమాజ సేవను వదలకూడదు. స్వార్థముకొరకే వినియోగించే సమయం, ధనంను వ్యతిరేకించాలి. ఒకరు మరొకరి కొనమే కాక సమాజ సేవావ్రతంలో కూడా వీరు బంధించబడినారనటానికి అక్షతలు ప్రతీక. పుష్పముల కర్థము నవ్వుతూ తుళ్ళుతూ జీవించటం. ఒకరు మరొకరిని నవ్వించాలి, ఆడించాలి. ఒకరు మరొకరిని చూసి సంతసించాలి. ఒకరు మరొకరిని సుగంధితం చేయుటకు, కీర్తి వ్యాపింప చేయుటకు, ప్రశంసించుటకు నిత్యమూ తత్పరులై ఉండాలి. ఎవరూ ఎవరినీ మరొకరి ఎదుట అవమానించకూడదు, తిరస్కరించకూడదు. ఈ ప్రకారంగా ఏ ఆదర్శాల కొరకు గరిక, పూలు, పసుపు, అక్షతలు, డబ్బు ఈ ఐదు వస్తువులతో గ్రంథిబంధనము చేశారో, ఆ లక్ష్యాలను నిరంతరం స్మరించుకోవాలి.

వివాహ విశేషయజ్ఞము

[అగ్ని స్థాపన, ప్రదీపనము సమిధాధానం, జలప్రసేచనం ఆజ్యాహుతి తర్వాత ప్రత్యేక ఆహుతులు వేయాలి. 1) ప్రాయశ్చిత్త హోమం 2) రాష్ట్రభృత్ హోమం 3) జయాహోమం 4) లాజా హోమం- ఇలా హోమాలు 4 భాగాలుగా విభజించబడ్డాయి. ఇది చాలా సమయం పట్టే పద్ధతి కాబట్టి సమయం, సౌకర్యం దృష్టిలో ఉంచుకొని ఆహుతులు వేయాలి, కానీ వాటి మర్మము పూర్తిగా తెలుసుకోవాలి.]

1) ప్రాయశ్చిత్త హోమం: దీని ఉద్దేశ్యము దాంపత్య జీవితంలో బాధాకరము కాబోయే కుసంస్కారములను స్వాహా చేయడం. ఎవరైనా పత్నీవ్రతమును ఉల్లంఘించినట్లయితే, దానిని ఒక స్వప్నంవలె మరిచిపోవాలి. ఇటువంటి పొరపాటు గురించి ఎవరినీ నిందించుట, సందేహించుట, ఆంక్షలు విధించుట తగదు. ఇదే

విధంగా మత్తుపదార్థాల అలవాటు, కటుత్వము స్వార్థపరత్వము, అహంకారము మొండితనం మొ॥ బలహీనతలు ఉంటే వాటిని త్యజించాలి. ప్రాయశ్చితంలో అటువంటి పొరపాటు భవిష్యత్తులో జరుగకుండా సంకల్పించాలి, తద్వారా దాంపత్య జీవనములో విఘ్నము కలగదు.

2) రాష్ట్రభృత్ హోమం: దీనికి సంబంధించి-కుటుంబము సమాజము, దేశముపట్ల ఉత్తరదాయిత్వము గృహస్థుపైన ఉన్నది. దానిని ఉత్సాహము, శ్రద్ధ, ఉదారతతో నిర్వహించాలి. ఈ ప్రేరణ కొరకు ఆహుతులు సమర్పించాలి

3) జయాహోమం: దీనిఅర్థము తమ తమ అసంయమము, లోభము, క్రోధము, అహంకారము మొదలైన దోషములను జయించుట. ఈ దుష్ప్రవృత్తుల విశృంఖలత్వము వలన వివాహ ఉద్దేశ్యము ఆదర్శము నష్టమవుతుంది. పతి-పత్ని ఆత్మజయులై ఒకరు మరొకరి పట్ల అసంయమముగా వ్యవహరిస్తే, అహంకారం చూపిస్తే బాధపెడితే, అణచివేస్తే, వారి పట్ల రెండోవారికి అశ్రద్ధ, అసంతోషం పెరుగుతాయి. ఫలస్వరూపంగా దాంపత్య జీవనంలో సౌమనస్యం తగ్గిపోతుంది. అందుకే ఆత్మజయము కొరకు అగ్ని దేవునికి ఆహుతులు సమర్పించి ఆరోజునుండీ ప్రయత్నం ప్రారంభించాలి.

4) లాజహోమం: లజ్జ కీర్తి, ప్రతిష్ఠ, గౌరవము అభివృద్ధి కొరకు. ఒకరు మరొకరిని యశస్విగా గొప్పవారిగా చేస్తారు. లోక లజ్జ గురించి ధ్యానం ఉంచుకొంటారు. లాజ అంటే మరొక అర్థము ధనధాన్యము, వైభవము అని. ఇద్దరూ కలిసి మెలసి కుటుంబ సమృద్ధి, ఉత్పాదన, నిర్వహణను సరిగ్గా ఉంచుకొనుటకు పూర్తి ప్రయత్నం చేయాలి.

ఈ మహత్వపూర్ణ ప్రయోజనాలను ఉద్దేశించినవే ఈ హోమాలు. వీటి తర్వాత 24 సార్లు గాయత్రీ మంత్రముతో

ఆహుతులు-సామూహిక సుస్వర ఉచ్చారణతో చేయాలి. ఈ ఆహుతులన్నీ వధూవరులు కూర్చునే చేస్తారు. వరుడు నేతితో, వధువు హవన సామగ్రితో ఆహుతులనర్పిస్తారు.

శిలారోహణము

శిలపైన (సానికల్లు) పాదం7 సార్లు ఉంచుతూ, ఇలా ప్రతిజ్ఞ చేయాలి. అంగదుడు ఎలా అయితే తన పాదం మోపాడో, అలాగే రాతిమీద గీతవలె తమ ఉత్తరదాయిత్వ నిర్వహణకు గట్టి పట్టుదలపట్టాలి. ఈ దర్మకృత్యము ఆటలాగా వేళాకోళంలాగా కాక ఈ ప్రతిజ్ఞలు నిష్ఠతో, రాతిమీద గీతలవలె శాశ్వతం కావాలి. ఇది రాతి కొండ వలె చిరస్థాయిగా ఉండాలి.

లాజహోమం

లాజహోమం మాత్రం యజ్ఞకుండం చుట్టూ 4 సార్లు తిరుగుతూ నిలబడి వేస్తారు. వధువు సోదరుడు నెయ్యి, శామీ పత్రములు కలిపిన పేలాలు తీసుకొని వారి వెంట నిలబడతారు. ఒక్కొక్క ప్రదక్షిణలో ఒకసారి, సోదరికి పేలాలు యిస్తాడు. ఆమె పతికి యిస్తుంది.

ప్రదక్షిణలు, ఆహుతులు ఒకేసారి జరుగుతాయి. ఒక ప్రదక్షిణలో ఒక్కొక్క మంత్రంతో 3 ఆహుతులు చొ॥న 3 ప్రదక్షిణలలో మొత్తం 9సార్లు మరియు నాల్గవ ప్రదక్షిణలో 1సారి లాజ హోమం చేస్తారు. 1) 'ఓం అరమణదేవ..' 2) 'ఓం ఇదం నార్యు..' 3) 'ఓం ఇమాంలజ్ఞా నాయ..' 4వ ప్రదక్షిణలో 'ఓం భగాయ సావాస్వా...' మంత్రముతో చేయాలి. మొదటి మూడు ప్రదక్షిణలలో వరుడు, తర్వాత 4వ ప్రదక్షిణలో వధువు ముందు వుంటుంది. వీని తర్వాత 3 సార్లు ప్రదక్షిణలు చేయాలి. లాజ హోమం మాత్రం ఉండదు. ప్రదక్షిణతో 'అతుయమగ్ర'.... మంత్రం ఉచ్చరించాలి. శిలారోహణముతో యిది చేయాలి. వీని మంత్రము 'ఓం ఆరోహమ్'.... యజ్ఞ భగవానుని చుట్టూ

ప్రదక్షిణలు చేస్తూ ఈ మహోన్నత ప్రాణపదంగా నిర్వహిస్తామని శపథం చేయాలి.

సోదరుని ఇంటినుండి అన్నము మొ॥నవి లాజాల రూపంలో సోదరికి లభిస్తాయి, అవి ఆమె తన భర్తకు యిస్తుంది. వ్యక్తిగత ఉపయోగము కొరకు పితృగృహము నుండి లభించినప్పటికి దాచి పెట్టుకొనకుండా భర్తకు సమర్పించినట్లే భార్య కూడా తనకు లభించిన వాటిని భర్తకు సమర్పిస్తుంది. భర్త యిలా ఆలోచిస్తాడు-మేము కాయకష్టం చేసి ఏది సంపాదిస్తామో దానితో పని గడుపుకుంటాము. ఎవరైనా ఉదార పూర్వకంగా యిచ్చిన అనుదానాన్ని, శ్రమపడకుండా తిని ఋణగ్రస్తులం ఎందుకు కావాలి? అందుకే పత్ని యిచ్చిన నెయ్యి కలిపిన లాజాలను తినటానికి దాచి ఉంచకుండా యజ్ఞంలో హోమం చేస్తాడు. జనకల్యాణం కొరకు వాయురూపంలోకి మార్చి వాయుమండలంలోకి పంపిస్తున్నాడు. ఈ ప్రక్రియ మహోన్నత ఉద్దేశ్యాన్ని తెలియజేస్తుంది. ఉచితంగా లభించిన దానిని స్వీకరించకూడదు, స్వీకరిస్తే లోకహితము కొరకే ఖర్చు చేయాలి. తమ స్వంతశ్రమచేత సంపాదించినదానితోనే గడుపుకోవాలి. మృత భోజనంలో కూడా యిదే ఆదర్శముదాగున్నది. తండ్రి ద్వారా లభించిన ధనాన్ని తనకోసం ఖర్చు చేయకుండా సమాజ సేవకులైన బ్రాహ్మణుల జీవిత నిర్వహణ కోసం ఖర్చు చేయాలి.

ఇదే విషయం కట్నకానుకలకు కూడా వర్తిస్తుంది. పితృ గృహము నుండి ఉదారపూర్వకంగా లభించింది, వారి భావన ప్రశంసనీయము, కానీ మీకు కూడా ఒక భావన ఉండాలికదా. ఉచితంగా లభించిన దానిని తినుట, సంపాదించుకొనే ఏ మనుష్యునికైనా రుచించదు. శ్రమించకుండా లభించిన ధనము, ఉదారభావనతో యిచ్చిన దానమైనప్పటికీ జీర్ణంకాదు అని అతడు ఆలోచించుట సబబే. అందుకే కానుకలను లోకకళ్యాణము కొరకు

పరమార్థ యజ్ఞములో ఆహుతిచ్చుట ఉచితమే. అందుకే వధువు సోదరుడు యిచ్చిన లాజాలను యజ్ఞకార్యములో వినియోగిస్తాడు. కట్నం యొక్క ఉపయోగం కూడా సరిగ్గా ఇదే వివాహ సందర్భంగా వర పక్షము వారు చాలా దానము పుణ్యకార్యములు చేసే సాంప్రదాయము కూడా ఉన్నది. దానంగా దొరికిన దానినంతటిని దానము చేయుట మంచిదే. వివాహ సమయంలోనేకాక తర్వాత ఇదే వైఖరిని అనుసరిస్తే మంచిది, లేకపోతే పరలోకానికి ఋణపడి వుంటాము.

ఆ అనుదానాన్ని పరమార్థానికి ఉపయోగించి ఉదార పరంపర తనతో ఆగిపోకుండా దాన్ని జనకల్యాణానికి విస్తరించాలి. భారతీయ సంస్కృతి యొక్క ఆ ఉదార భావన ఎక్కడ? నేటి ధనలోభులైన కన్యా పక్షమువారిని కట్నం పేరుతో దోచుకోవాలనుకునేవారి పైశాచికమైన కోర్కె లెక్కడ? భూమికి ఆకాశములకున్నంత తేడా. ఎవరు తన ఆత్మజ కన్యను యిచ్చారో వారికి వర పక్షమువారు రోమరోమము కృతజ్ఞులై ఉండాలి. ఈ అలౌకిక ఉపహారానికి బదులుగా ఏవిధంగా శ్రద్ధ సద్భావన వ్యక్తం చేయాలో ఆలోచించాలి. దీనికి విరుద్ధంగా, కన్యాపక్షము వారిని అణచివేయబడిన వారుగా భావించి రకరకాలుగా బాధించుట పీల్చి పిప్పిచేయుటకు ప్రణాళికలు వేయుట చూస్తే భారతీయ పరంపరకు పూర్తి విరుద్ధమని తెలుస్తుంది. ధర్మం స్థానంలో అధర్మం దేవత్వ స్థానంలో అసుర సామ్రాజ్యం వ్యాపించింది. లాజహోమము వర్తమాన క్షుద్ర ఆలోచనలను ధిక్కరిస్తున్నది, కట్నకానుకల విషయంలో సరియైన దృష్టికోణం అనుసరించేందుకు ప్రేరణ నిస్తుంది.

సప్తపది:

ప్రదక్షిణల తర్వాత సప్తపది చేయబడుతుంది. 7 సార్లు వరుడు వధువు అడుగు అడుగు కలిపి సైనికులవలె ముందుకు

నడుస్తారు. బియ్యం 7 కుప్పలు ఉంచాలి. ఈ లక్ష్య చిహ్నాలపై పాదముంచుతూ ఇద్దరూ ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తారు. ఈవిధంగా 7 సార్లు 7 అడుగులు వేస్తారు. ఒక్కొక్క అడుగుకు ఒక్కొక్క మంత్రము చెప్పబడుతుంది.

మొదటి అడుగు అన్నము కొరకు, రెండవది బలము కొరకు మూడవది ధనము కొరకు నాల్గవది సుఖము కొరకు, ఐదవది ప్రజకొరకు ఆరవది ఋతు చర్య కొరకు, ఏడవది మిత్రతకొరకు వేయబడుతుంది.

వివాహము తర్వాత పతి-పత్ని కలిసి ఏడు కార్యక్రమములు అనుసరించవలసి ఉన్నది. దానిలో ఇరువురికి తగిన న్యాయసంబంధమైన యోగదానము సప్తపదిలో నిర్ధారించబడ్డాయి.

మొదటిది అన్నము కొరకు: ఆహారము ఆరోగ్య వర్ధకముగా వుండాలి. ఇంటిలో రుచులకు స్థానం ఉండకూడదు. అధిక స్వాదిష్టము కానప్పటికీ, ఆరోగ్యమును రక్షించ గలిగినదే వంటయింటిలో తయారు కావాలి. అన్నము ఉత్పాదన, అన్నము రక్షణ, అన్నము సదుపయోగము ఎవరు చేస్తారో అతడే సఫల గృహస్థు. అధికంగా వండటం, ఎంగిలి వదలి వేయుట మూతలు సరిగ్గా పెట్టకుండా ఎలుకలకు అవకాశమిచ్చుట, కారము-మసాలాలతో తమోగుణమును పెంచుట, స్వచ్ఛతను అశ్రద్ధచేయుట. వీటి కారణంగా ఆహారం అధికంగా నష్టమైనా ఆరోగ్యం మాత్రం కాపాడబడదు. ఆహార సాత్వికతను కాపాడటం దాంపత్య జీవితం యొక్క ఒక ఉత్తరదాయిత్వం.

రెండవ అడుగు శారీరక మానసిక బలముల కొరకు: వ్యాయామము, పరిశ్రమ, నియమిత ఆహార వ్యవహారము శరీర బలాన్ని స్థిరంగా ఉంచుతుంది. అధ్యయనము, చర్చ విమర్శల బలము పెరుగుతుందో, సశక్తము సమర్థవంతమవుతాయో వాటిని గురించి

ఆలోచిస్తూ వుండాలి.

మూడవ అడుగు ధనము కొరకు: బడ్జెటు వేసుకొని అర్థవ్యవస్థ నడుపుకోవాలి. పైసా కూడా అపవ్యయం కాకూడదు. ఉచిత కార్యములలో లోభితనము వద్దు. ఫాషన్, వ్యసనము గొప్పలకోసము ఖర్చు చేయకుండా కుటుంబఉన్నతికి దాచిఉంచాలి. ఉపార్జనకు పతి-పత్ని ఇద్దరూ కృషి చేయాలి. పురుషులు బయటికి వెళ్ళి వ్యవసాయము, ఉద్యోగము మొదలైనవి చేస్తే స్త్రీలు కుట్టటం, ఉతకటం, వంట, పరిశుభ్రత, విరిగిపోయిన వస్తువుల మరమత్తు చేసి సంపాదించాలి. ఆర్జనపట్ల ఎంత ధ్యానముంచుతామో ఖర్చు యొక్క మర్యాదలను అంతే ధ్యానముంచుతూ అర్థ వ్యవస్థను నిర్వహించుట దాంపత్య జీవనం యొక్క ఆవశ్యక కర్తవ్యం.

నాల్గవ అడుగు సుఖంకోసం: విశ్రాంతి, మనోరంజనం, వినోదం, హాసము పరిహాసము యొక్క వాతావరణం సృష్టించుకొన్నట్లయితే పేదరికంలో కూడా ధనవంతుల ఆనందం లభిస్తుంది. ఇద్దరూ ప్రసన్న చిత్తులై ఉండాలి. నవ్వుట అలవాటు చేసుకోవాలి. ఎల్లప్పుడూ నవ్వుతూ జీవితం గడపాలి. చిత్తమును తేలిక చేసుకోవాలి. సంతోషం సదా సుఖంగా వుండే నీతిని అనుసరించాలి.

అయిదవ కర్తవ్యం ప్రజా పాలన : ఇంటిలోని సభ్యులంతా సంపాదించే వారి ప్రజ అవుతారు. సంతానం, ఆశ్రిత పశువులు, నౌకర్లు కూడా ప్రజయే. ఈ ఆశ్రితులందరి యొక్క సముచిత సంరక్షణము చేయాలి.

ఆరవ కర్తవ్యము ఋతుచర్యకు సంబంధించి: సంతానోత్పాదన ఒక స్వాభావికవృద్ధ, దాంపత్య జీవనంలో దీనికి కూడా స్థానమున్నది. దీనికి సంబంధించిన మర్యాదలను కఠినంగా తార్కికంగా పాలించాలి. అసంయమనం కారణంగా ఇరువురి ఆరోగ్యం సర్వనాశనంకావచ్చు. గృహస్థములో వుండి బ్రహ్మచర్యం సముచిత

పాలన చెయ్యాలి. పరస్పరం సహచరులు, స్నేహితులు, సంయోగులవలె వ్యవహరిస్తూ కాముకత యొక్క సర్వనాశ సందర్భాలను ఎంతో దూరంలో ఉంచాలి.

పదవ కర్తవ్యం మిత్రతను సుస్థిరం చేసుకొనుట, వృద్ధిచేసుకొనుట: తమవైపు నుండి పొరపాటు లేకుండా ఉండేందుకు ఇద్దరూ అప్రమత్తంగా ఉండాలి లేకపోతే సహచరులు అసంతుష్టులు కావచ్చు, అలగవచ్చు. రెండవవారు ఒక వేళ పొరపాటు చేసినప్పటికి సమాధానం కఠోరత, కర్కశత, దుష్టత్వంతోకాక సౌజన్యం సహృదయంతో యివ్వాలి.

ఈ మహోన్నత ప్రవర్తనవలన తమనుతాము మార్చుకునేందుకు ప్రేరణ లభించాలి. బయటివారితో, దుష్టులతో కొంతమేరకు అనుసరించినప్పటికి ఆత్మీయజనుల హృదయాలను గెలవటానికి ఉదారత, సేవ, సౌజన్యము, క్షమ వంటి అస్త్రములనే ఉపయోగించాలి. సప్తపదిలో 7 అడుగులు వేస్తూ ఈ 7 కర్తవ్యములను గుర్తుంచుకోవాలి. ఈ ఆదర్శాలను సిద్ధాంతాలను పట్టుదలగా ఆచరిస్తే దాంపత్యజీవన సాఫల్యములో సందేహంలేదు.

ఆసనపరివర్తనం

ఇప్పటివరకు వధువు ఎడమవైపు కూర్చున్నది, బయటి వ్యక్తి వలె. సప్తపది, ప్రతిజ్ఞల తర్వాత ఇంటావిడ ఆత్మీయురాలు అయింది. అందువలన ఆమెను కుడివైపు కూర్చోపెడతాము. కుడినుండి ఎడమకు వ్రాస్తాము. కుడి ప్రథమం ఎడమ ద్వితీయం. సప్తపది తర్వాత పత్నికి ప్రాముఖ్యత లభించింది.

లక్ష్మీనారాయణులు, ఉమామహేశ్వరులు, సీతారాములు, రాధేశ్యామ్, శచీపురందరులు మొదలైన పేర్లలో పత్ని పేరు మొదట, పతిపేరు తర్వాత వచ్చింది. ఎడమవైపు నుండి కుడివైపుకు రావటం ఈ అధికారం యొక్క హస్తాంతరణమే. ఎడవైపునుండి కుడివైపుకు

వచ్చిన తర్వాత గృహస్థ జీవనంలో ప్రముఖ సూత్రధారి అవుతుంది.

వగలు వివాహామైతే సూర్యదర్శనమ రాత్రియైంతే ధ్రువతారదర్శనం చేయిస్తారు. సూర్యదర్శన మంత్రము -

"ఓం తచ్చక్షుర్దేవాహితమ్ పురస్తాత్..."

ధ్రువదర్శన మంత్రము "ఓం ధృవమసి..."

ధ్రువలేకసూర్యదర్శనం:

ధ్రువుడు స్థిరతార, మిగిలిన తారలు గతిశీలమై వుంటాయి. ధ్రువుడు నిశ్చితస్థానంలో ఉంటే మిగిలిన తారలు దానిచుట్టూ ప్రదక్షిణం చేస్తూ వుంటాయి.

ధ్రువదర్శనం అర్థమేమిటంటే ఇరువురూ తమ తమ పవిత్ర కర్తవ్యముపట్ల అదేవిధంగా ధృడంగా ఉండాలి. ఏ కారణములు వచ్చినప్పటికీ ఆదర్శములనుండి విచలితులుకాక ప్రతిజ్ఞను నెరవేర్చాలి. ధృవుడు స్థిరచిత్తంతో ఉండటానికి, సుధృడంగా వుండడానికి ప్రేరణ యిస్తాడు. ఇదే విధఃగా సూర్యుడు కూడా తన ప్రఖరత, తేజస్విత, మహత్వము సదా స్థిరంగా కలిగివుంటాడు. తన నిర్ధారిత పథములో నడుస్తాడు. మనం కూడా ఇలాగే చేయాలనే భావన పత్ని-పతి గ్రహించాలి.

శపథఆశ్వాసన

వధువుకు ఒక అత్యంత హృదయస్పర్శియైన ఆశ్వాసన యిచ్చి చివరి ప్రతిజ్ఞ చేస్తున్నాడు-నిస్సందేహంగా పిల్లలను పోషిస్తాను. ఇందుకోసం వధువు భుజం మీద లేక శిరస్సుమీద చేయివుంచి నిజాయితీ నిష్ఠతో విశ్వాసాన్ని కలిగిస్తూ జీవితాంతం ఈ వచనాన్ని పాటిస్తానని తెలియజేస్తాడు.

వెనుకటిరోజుల్లో కొంతమంది పురుషుల వ్యవహారము స్త్రీలపట్ల మోసము, కపటము, విశ్వాసఘాతముతో ఉండేది.

రూపయవ్వనములను జుర్రుకొని కొద్దిరోజులు తియ్యటిమాటలు చెప్పి తర్వాత క్రూరంగా దుష్టంగా ప్రవర్తించేవారు. అడుగుఅడుగునా వారిని బాధించి తిరస్కరించారు. చెప్పులలాగా వాడుకోవటం, పెంపుడు జంతువులు పక్షులకు కూడా విధించనటువంటి ఆంక్షలు నిషేధాలు విధించేవారు. ప్రతిజ్ఞలను ఉల్లంఘించి ఆర్థిక, శీల విషయాలలో విశృంఖలంగా ప్రవర్తించేవారు. పత్ని యొక్క కనీస అవసరాలు కోర్కెలుకూడా పట్టించుకొనేవారు కాదు. సమాజంలో ఇటువంటి సంఘటనలు తక్కువేమీ జరగుటలేదు.

ఈ దశలో పతిచేసే ప్రతిజ్ఞలు నామమాత్రమని అన్పించవచ్చు. స్థితి చూస్తున్నప్పుడు ఈ భయము సహజమే. సంతానంలేదని లేదా ఆడపిల్ల మాత్రమేననే వంకతో రెండవ వివాహము చేసుకోవటానికి నిర్ణయించుకొని రకరకాల అత్యాచారాలు చేస్తారు. అవి చూస్తూంటే వింటుంటే మనసులో భీతి కలుగుతుంది. పత్ని శిరస్సుమీద లేదా భుజం మీద చెయ్యి పెట్టి ముఖ్యులందరి ఎదుట ఇతరులలాగా తనను శంకించవద్దని తన కర్తవ్యపాలన చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాడు. ఈ సందర్భంగా "ఓం మమవ్రతే హృదయం దధామి." మంత్రాన్ని ఉచ్ఛరిస్తాడు. దీని అర్థం ఇరువురి హృదయాలొక్కటై దాంపత్యజీవిత ఉత్తరదాయిత్వాలను పూర్తి నిజాయితీతో నెరవేరుద్దాము.

సుమంగళి

వధువునుదుట వరుడు తన ఉంగరపువ్రేలితో సింధూరం ఉంచుతాడు. దీనికి మంత్రము "ఓం సుమంగళీరియం వధూ..." చెప్తారు. దీని భావన ఇరువురమూ స్వేచ్ఛాపూర్వకంగా సమ్మతితో వివాహము చేసుకొన్నాము. వొత్తిడి, మోసమేమీ లేదు. ఒకరినొకరు నిర్వహించుటకు అభివృద్ధి చేయుటకు సాధ్యమైనదంతా చేస్తాము. ఇతరుల ఎదుట మా ఏకమైన ఆదర్శాన్ని, అనుకరణను వుంచుతాము. ఆత్మా పరమాత్మల సాక్షిగా నిజాయితీతో వుంటాము. ఈ ఆత్మసమర్పణ

రూప యజ్ఞముద్వారా మా యిరువురికే కాదు, సమస్త కుటుంబానికి, సంపూర్ణ సమాజానికి బలము, ఉల్లాసము కలిగేటటువంటి వాతావరణం ఉత్పన్నం చేస్తాము.

మిగిలిన యజ్ఞంలోని కర్మకాండ:

నిర్వహించాలి. స్విష్టకృతహోమం, పూర్ణాహుతి, వసోధార, ఆరతి, ఘృతఅవఘ్రాణము, భస్మధారణము, క్షమాప్రార్థన సాష్టాంగ నమస్కారం శుభకామన, అభిలషించడం, ప్రదక్షిణ, విసర్జన సత్సంకల్ప పఠనంతో ముగిస్తారు. హాజరైన వారంతా పుష్పవర్షం కురిపిస్తూ ఆశీర్వదిస్తారు. ఇరువురికి పండ్లుఇచ్చి వేదిక నుండి వీడ్కోలు చెప్పాలి.

వివాహ సంస్కార సమయంలో ఏప్రతిజ్ఞలు చేశారో, ఏ ప్రశిక్షణ పొందారో దానిని విని విననట్లు దులిపి వేసుకున్నట్లు వుంటే ఈక్రియాకృత్యమంతా విలువలేనిదై పోతుంది. హృదయం లోతుల్లో దాచుకొని అవకాశమున్నప్పుడల్లా ఈ భావనలు ప్రేరణలను చింతన మననం చేసుకోవాలి. ఈ భావనలను కార్యాన్వితం చేయుటకు రెండువైపులనుండి ఎక్కువ నిజాయితీ, జాగరూకత వహించాలి. దీని వలన వివాహోద్దేశ్యము పూర్తవుతుంది. దాంపత్య జీవనంలో ఆనందము ఉల్లాసము అభివృద్ధియవుతూ పోతాయి.

ఈ ప్రతిజ్ఞలు, భావనలు మళ్ళీ మళ్ళీ హృదయంగమం చేసుకోవటానికి "వివాహదివసోత్సవం" అనే సాంప్రదాయం ప్రచలనం కావాలి. ప్రతి సంవత్సరం సరళతా పూర్వకంగా నిర్వహించుకోవచ్చు. దీనివలన దాంపత్య జీవనాన్ని ఉత్కృష్టము ఆదర్శవంతము చేసే ప్రేరణ లభిస్తూ వుంటుంది.

ఎవరికి వివాహమైనదో, ఎవరికి వివాహము కాబోతున్నదో వారు కూడా వివాహ సంస్కారములో లభించే ప్రేరణలను హృదయంగమం చేసుకోవాలి, నవ వధువులవలెనే వారి దాంపత్య జీవనంలో వాటిని అమలు చేసుకోవాలి.

మంగళం భూయాత్